క్లుప్తంగా

నేడు సీతారామ కల్యాణం

లింగాల : లింగాల మండల కేంద్రంలోని శ్రీకోదండ రామాలయంలో శుక్రవారం ప్రథమ వార్షికోత్సవం జరగనుంది. ఈ విషయాన్ని నిర్వాహకులు తెలిపారు. వేదపండితులచే సీతారాముల కల్యాణం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

రేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పులివెందుల రూరల్ : పులివెందుల పట్టణంలోని 33/11కేవీ పులివెందుల సబ్ స్టేషన్ మెయింటెనెన్స్‌లో భాగంగా శనివారం ఉదయం 7.30 నుండి 11 గంటల వరకు ఈ సబ్ స్టేషన్ పరిధిలోని ఫీడర్స్ కింద విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది. ఈ విషయాన్ని విద్యుత్ ఏఈ జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. అలాగే కోతిసమాధి సబ్‌స్టేషన్ మెయింటెనెన్స్‌లో భాగంగా సబ్ స్టేషన్ పరిధిలోని ఫీడర్స్ కింద విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ జేఈ రమేష్ తెలిపారు.

నేడు మల్లేలకు ఎంపీ రాక

తొండూరు : కడప పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి నేడు (శుక్రవారం) మల్లేల గ్రామానికి రానున్నట్లు తొండూరు మండల వైఎస్సార్సీపీ ఇన్‌చార్జి వైఎస్ మధురెడ్డి, మండల అధ్యక్షుడు రవీంద్రారెడ్డిలు తెలిపారు. శుక్రవారం ఉదయం 6.30గంటలకు తొండూరులో ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని తెలిపారు. కావున మండలంలోని వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేయాలని కోరారు.

గర్భిణులకు అవగాహన సదస్సు


మాట్లాడుతున్న డాక్టర్ ముంతాజ్, చిత్రంలో హెల్త్ ఎడ్యుకేటర్ రమణమ్మ

తొండూరు : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సంతకొవ్వూరులో డా.ముంతాజ్ ఆధ్వర్యంలో పీసీపీ ఎన్‌డీటీ యాక్ట్‌పై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రమణమ్మ మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆశాకార్యకర్త గ్రామాల్లో ఉన్న గర్భిణులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొచ్చి పరీక్షలు చేయించాలన్నారు. గర్భిణుల వివరాలు నమోదు చేసుకుని, వారు స్కాన్ సెంటర్‌కు ఎక్కడికి వెళ్తున్నారు.. అబార్షన్ చేయించుకుంటున్నారా, ఎక్కడ చేయించుకుంటున్నారు అన్న వివరాలు డాక్యుమెంటేషన్ చేయాలని సూచించారు. లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడితే శిక్ష పడుతుందన్నారు. జిల్లాలోని ప్రోగ్రాం ఆఫీసర్లు, పోలీస్, ఐసీడీఎస్ శాఖల వారు స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేస్తున్నారన్నారన్నారు. డా.ముంతాజ్ మాట్లాడుతూ సంతకొవ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి స్కానింగ్ మిషన్ మంజూరైందని, గర్భిణులకు ఇక్కడే స్కానింగ్ చేస్తామన్నారు. ప్రతినెల ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని 9, 10 తేదీల్లో నిర్వహిస్తామన్నారు.

ఆర్బీకేలు

రైతు నేస్తాలు..



చక్రాయపేట రైతు భరోసా కేంద్రం

- విత్తు నుంచి విక్రయం దాకా అండగా..
- పండుగలా మారిన వ్యవసాయం
- ఆనందం వ్యక్తం చేస్తున్న రైతాంగం

65
ఆర్బీకేలు

రూ.16.20
కోట్ల
నిర్మాణ వ్యయం

ఏటికీ ఎదురీదిన రైతు బతుకులు ఇప్పుడు సేదతీరుతున్నాయి. విత్తనాలు, ఎరువుల కోసం తిప్పలు తప్పాయి. దళారుల దందాకు అరదండాలు పద్దాయి. నాగేటి చాళ్లలో నవోదయం వికసించింది. సాగుబడికి స్వేచ్ఛ.. అన్నదాతకు విముక్తి దొరికాయి. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక రైతే రాజయ్యాడు. అందరికీ అన్నం పెట్టే అన్నదాతకు అడుగడుగునా ప్రభుత్వం అండగా నిలుస్తోంది. రైతు భరోసా కేంద్రాలు (ఆర్బీకేలు) ఏర్పాటు చేసి, అన్ని రకాల సేవలు అందిస్తూ వ్యవసాయాన్ని పండుగలా మార్చింది. దీంతో అన్నదాతలు ఆనందంగా జీవిస్తున్నారు.

పులివెందుల : రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయకమందు విత్తనాలు, ఎరువులు, పురుగు నివారణ మందుల కోసం మండల, నియోజకవర్గ కేంద్రానికో, లేక జిల్లా కేంద్రానికో వెళ్లాల్సి వచ్చేది. అలాగే రైతులు పండించిన ఉత్పత్తులను విక్రయించుకోవాలంటే.. ఉన్న ఊర్లో దళారులను, లేనిపక్షంలో దూర ప్రాంతంలో ఉన్న మిల్లుల వద్దకు వెళ్లాల్సి ఉండేది. కానీ రైతు భరోసా కేంద్రాలు వచ్చిన తర్వాత ఉన్న ఊర్లోనే అన్ని రకాల సేవలు పొందుతున్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగు నివారణ మందులు సైతం గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల్లోనే అందుతున్నాయి. పంట ఉత్పత్తుల కొనుగోలు కూడా రైతు భరోసా కేంద్రాల వద్దే జరుగుతోంది. ధాన్యాన్ని రైతుల కళ్లాల వద్దకు వెళ్లి ప్రభుత్వమే కొనుగోలు చేస్తోంది. వీటితోపాటు సాగు చేసిన పంటలకు ఈ క్రాప్ బుకింగ్ చేపడుతున్నారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట నష్టం జరిగినప్పుడు.. అంచనా వేయడం కూడా రైతు భరోసా కేంద్రాల సిబ్బందే చేస్తున్నారు. పంటల సాగుకు సంబంధించిన సూచనలు, సలహాలతోపాటు యాజమాన్య పద్ధతులు, ఎరువుల వాడకం వంటి సేవలు అందిస్తున్నారు. ఈ పనులన్నింటి కోసం వ్యవసాయ సహాయకులను ఏర్పాటు చేశారు. ఇలా రైతు భరోసా కేంద్రాలు రైతులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నాయి.

ఆర్బీకే విధులు

పంటకోత ప్రయోగాలు, పంట బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ, కనీస మద్దతు ధరకు కోలుగోలు కేంద్రాలు, పొలంబడి, ఎరువులు, విత్తనాల పంపిణీ, పురుగుల నివారణ మందులు, పంటను కాపాడుకోవాడానికి అన్ని విధాల సహకారాలు అందించడం జరుగుతోంది. అలాగే బ్యాంకింగ్ కరస్పాండెంట్ సేవలు, యాంత్రీకరణ పథకం, రైతులతో గ్రూపులను ఏర్పాటు చేయడం, వారికి రుణాలు ఇప్పించడం. డ్రోన్‌లు అందించడం చేస్తున్నారు.

ఇబ్బందులు తప్పాయి



గతంలో ఎరువులు, పురుగు మందుల మందుల కోసం గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు వెళ్లాల్సి వచ్చేది. ప్రస్తుత ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం గ్రామీణ ప్రాంతాల్లో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసింది. రైతులు కావలసిన ఎరువులు, మందులు అక్కడి నుంచే సరఫరా చేస్తున్నారు.దీంతో రైతులకు ఇబ్బందులు తొలగాయి.

- అనిల్ కుమార్ రెడ్డి, యువరైతు, తేలూరు

ఎంతో మేలు జరిగింది



వ్యవసాయ సేవలకు సంబంధించి ఈ ఐదేళ్ల మాకు ఎలాంటి కష్టం లేదు. గ్రామాల్లోనే రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటయ్యాయి.అప్పటి నుంచి మాకు ఏం కావాలన్నా అక్కడ దొరుకుతున్నాయి. విత్తనాలు, ఎరువులు ఇస్తున్నారు.పంటలు నష్టపోతే పరిహారం ఇస్తున్నారు. అర్బీకేల ద్వారా మాకు ఎంతో మేలు జరిగింది.

- భాస్కర్ రెడ్డి, రైతు, నల్లపురెడ్డి పల్లె

వలంటీర్లు రాజీనామా

పులివెందుల రూరల్ : పులివెందుల మండల పరిధిలోని ఎర్రబల్లె-1, ఎర్రబల్లె-2 సచివాలయంలో పనిచేస్తున్న సుమారు 18 మంది వలంటీర్లు గురువారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను స్థానిక మండల సభాభవనంలో ఎంపీడీఓ దివాకర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వలంటీర్లు మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు వలంటరీ వ్యవస్థ ద్వారా పనులు చేయించుకోవద్దని కోర్టుకు తెలపడంతో.. వలంటీర్లు స్పందించి తాము ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి వెంటే ఉంటామంటూ తన పదవులకు రాజీనామా చేశామన్నారు. తెలుగుదేశం జనసేన, బీజేపీ పార్టీలు ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నినా రాబోయే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గెలిచి రెండోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారన్నారు.

వేముల మండలంలో..

వేముల : మండల వ్యాప్తంగా అన్ని పంచాయతీల్లో పనిచేస్తున్న వలంటీర్లు గురువారం రాజీనామా చేశారు. మేమంతా సీఎం జగన్ మోహన్‌రెడ్డికి మద్దతుగా నిలుస్తామన్నారు.

లింగాల మండలంలో..

లింగాల: లింగాల మండలంలో గురువారం వలంటీర్లు రాజీనామా చేశారు. గురువారం వారి రాజీనామా పత్రాలను ఎంపీడీఓ కార్యాలయంలోని ఎంపీడీఓ తేజోత్స్నకు అందజేశారు. మండలంలోని కామసముద్రం సచివాలయ పరిధిలో ఐదుగురు,, పెద్దకుడాల సచివాలయ పరిధిలో 8 మంది, మురారిచింతలలో నలుగురు వలంటీర్లు గురువారం రాజీనామా చేశారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌ల వ్యాఖ్యలకు నిరసనగా రాజీనామా చేశామని వారు తెలిపారు. ఇప్పటి నుంచి తాము వైఎస్సార్సీపీ వారియర్స్‌గా పనిచేస్తామన్నారు. తిరిగి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యేందుకు తాము కృషిచేస్తామన్నారు.

సాయుధ బలగాలతో పోలీసు కవాతు


అలవలపాడులో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు


కుమార్లకాల్వ గ్రామంలో..

వేంపల్లె : జిల్లా ఎస్పీ సిద్ధార్థ్‌కౌశల్, పులివెందుల డీఎస్పీ వినోద్‌కుమార్ ఆదేశాల మేరకు వేంపల్లె సీఐ చాంద్‌బాషా ఆధ్వర్యంలో సాయుధ బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు. 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా గురువారం మండలంలోని సమస్యాత్మక ప్రాంతమైన అలవలపాడు గ్రామంలో సాయుధ బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ కొనసాగింది. ఈ సందర్భంగా సీఐ చాంద్‌బాషా మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. గొడవల, అల్లర్లు సృష్టిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్‌కుమార్, ఆర్ ఎస్సై చంద్రశేఖర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో ప్రశాంతత నెలకొనాలి

చక్రాయపేట : సార్వత్రిక ఎన్నికల సందర్భంగా పల్లెల్లో ప్రశాంతత నెలకొనాలని,కక్షలు కార్పణ్యాలు తలెత్త కూడదని ఆర్కేవ్యాలీ సీఐ గోవిందరెడ్డి పేర్కొన్నారు.గురువారం ఎస్పీ సిద్దార్ధ కౌశల్,పులివెందుల డీఎస్పీ వినోద్ కుమార్ ఆదేశాల మేరకు మండ లంలోని కుమా ర్లకాల్వ, సిద్దారెడ్డిగారిపల్లెల్లో పోలీసు సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో ఎక్కడైనా అల్లర్లకు తావిచ్చినా,కవ్వింపు చర్యలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు తమ ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకోవాల న్నారు.కార్యక్రమంలో చక్రాయపేట,ఆర్కేవ్యాలీ,వేముల ఎస్సైలు వినో ద్ కుమార్, రంగారావు,ధనుంజయులు పోలీసులు పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : పులివెందుల రూరల్ సీఐ బాలమద్దిలేటి ఆధ్వర్యంలో గురువారం సింహాద్రిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ప్రజల్లో ఉన్న భయాందోళలను పోగొట్టి రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా చేయడమే పోలీసుల ధ్యేయమని చెప్పారు. కార్యక్రమంలో ఎస్సై అనిల్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబు మోసపూరిత హామీలు నమ్మొద్దు


మాట్లాడుతున్న ప్రముఖ వైద్యులు ఈసీ దినేష్‌రెడ్డి

వేముల : రాష్ట్ర ప్రజానీకాన్ని మభ్యపెట్టి ఓట్ల కోసం చంద్రబాబు నాయుడు మోసపూరిత హామీలు ఇస్తున్నాడని..ఎవరూ నమ్మొద్దని ప్రముఖ వైద్యులు ఈసీ దినేష్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన వేములలో గురువారం వైఎస్సార్సీపీ మండల ఇన్‌చ్చార్జి నాగెళ్ల సాంబశివారెడ్డి, జెడ్పీటీసీ బయపురెడ్డి, మండల పరిశీలకులు లింగాల రామలింగారెడ్డిలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో చంద్రబాబు రైతు రుణమాఫీ, డ్వాక్రా రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఐదేళ్లలో ఏ ఒక్కటీ కూడా నెరవేర్చలేదని విమర్శించారు. 2014 ఎన్నికల్లో నిరుద్యోగభృతి, ఇంటింటికి ఉద్యోగం ఇస్తామని చెప్పారని.. ఇప్పుడు ఎన్నికలు వచ్చే సరికి మళ్లీ 20లక్షల ఉద్యోగాలిస్తామని చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఆయనకు వచ్చే ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. సీఎం వైఎస్ జగన్ ప్రతి హామీని నెరవేర్చారన్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రజల మద్దతు సంపూర్ణంగా ఉందని, మాకు మళ్లీ జగనే నాయకుడు, సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. గ్రామాల్లో ఓట్లు అడుగుతున్నప్పుడు జగన్‌కు కాకపోతే ఎవరికి ఓట్లు వేస్తామని ప్రజలు గట్టిగా చెబుతున్నారన్నారు. ఈ ఐదేళ్లలో ఇచ్చిన హామీలను జగన్ నెరవేర్చడంతోనే ప్రజల్లో విశ్వాసం ఉందన్నారు. మండల ఇన్‌చార్జి నాగెళ్ల సాంబశివారెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్‌కు, ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబుకు ఎంతో వ్యత్యాసం ఉందన్నారు. 14 సంవత్సరాలు సీఎంగా పనిచేసిన చంద్రబాబు ఈ పథకం ప్రవేశపెట్టాను.. నాకు ఓటు వేయండని ధైర్యంగా ప్రజలను అడగలేకపోతున్నాడన్నారు. సీఎం వైఎస్ జగన్ ఐదేళ్లలో 99శాతం హామీలను అమలు చేసి ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. రాష్ట్రంలో సచివాలయాలను ఏర్పాటు చేసి ప్రజలకు పరిపాలన అందుబాటులోకి తీసుకువచ్చి దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచారన్నారు. ప్రస్తుత మేనిఫెస్టోలో చంద్రబాబు నాయుడు మెగా డీఎస్సీ చెబుతున్నాడని, 1998లో జరిపిన డీఎస్సీలో ఉద్యోగాలు ఇవ్వలేకపోతే రెండేళ్ల క్రితం సీఎం వైఎస్ జగన్ ఉద్యోగాలు ఇచ్చారన్నారు. అలాంటి చంద్రబాబు నాయుడు మెగా డీఎస్సీ నిర్వహిస్తానని చెప్పడం ప్రజలను మోసగించడమేనని విమర్శించారు. 2014 ఎన్నికల్లో రూ. 2వేలు నిరుద్యోగ భృతి ఇస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక హామీని మరచిపోయాడని, ఇప్పుడు మళ్లీ రూ.3వేలు నిరుద్యోగ భృతి ఇస్తానని చంద్రబాబు చెప్పినా ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. మళ్లీ వైఎస్ జగనే సీఎం కావాలని కోరుకుంటున్నారన్నారు. పులివెందుల అసెంబ్లీ ఎన్నికల్లో లక్ష మెజార్టీతో సీఎం వైఎస్ జగన్ విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. వైఎస్సార్సీపీ నాయకులు వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

అంకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

సింహాద్రిపురం : మండలంలోని అంకాలమ్మగూడూరులో వెలసిన అంకాలమ్మతల్లి తిరునాల ఘనంగా నిర్వహించారు. పూజారులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు.వైఎస్సార్సీపీ ఎన్నికల పరిశీలకులు గండ్లూరి వీరశివారెడ్డి, వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డిలు మళ్లీ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిలు భారీ మెజార్టీతో గెలవాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే గ్రామాల సుభిక్షం కోసం సిరిబండి మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం బండలాగుడు పోటీలను నిర్వహించారు. గెలుపొందిన వృషభాలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అశోక్‌రెడ్డి, సర్పంచ్ చల్లా మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు


అమ్మవారిని దర్శించుకున్న గండ్లూరి వీరశివారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, తదితరులు

జగన్‌కు మోసం చేయడం రాదు


ఓటు అభ్యర్థిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు


ప్రచారం చేస్తున్న వైఎస్ కిరణ్‌కుమార్‌రెడ్డి, తదితరులు


ప్రచారం చేస్తున్న చవ్వా దుష్యంత్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి

పులివెందుల టౌన్ : జగన్‌కు ఇవ్వడమే తెలుసు.. చంద్రబాబులా అబద్ధపు హామీలు ఇచ్చి మోసం చేయడం రాదని.. మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన తనయుడు వైఎస్ కిరణ్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హఫీజ్, వార్డు కౌన్సిలర్ పురుషోత్తంలతో కలిసి ఎర్రగుడిపాలెం, కడప రోడ్డు, గిరిహోటల్, గరండాల బ్రిడ్జి, తదితర ప్రాంతాల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అసెంబ్లీకి పోటీ చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, పార్లమెంట్‌కు పోటీచేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డికి మీ అమూల్యమైన రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. చంద్రబాబు మోసపూరిత హామీలను నమ్మి ప్రజలు ఎవరూ మోసపోకుండా తమకు మేలు చేసే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎన్నుకోవాలన్నారు. కార్యక్రమంలో కోఆప్షన్ చంద్రమౌళి, కౌన్సిలర్లు కోడిరమణ, విజయ్‌కుమార్ నాయుడు, రంగనాయకులు, మాజీ కౌన్సిలర్ కోళ్ల భాస్కర్, మాజీ ఎంపీటీసీ రమణారెడ్డి, అంకాలమ్మ ఆలయ చైర్మెన్ నాగేంద్ర ప్రసాద్, వైఎస్సార్సీపీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డేనియల్, జిల్లా యువజన సంఘం ప్రధాన కార్యదర్శి రాజేష్, వైఎస్సార్సీపీ నాయకులు కొమెర హరినాథ్, రమేష్‌నాయుడు, సూరీ, శంకర్, ఖగేశ్వర్, టెంకాయల రాము, శ్రీను, వెంకటస్వామి, కృష్ణమూర్తి, నాగరాజు, ఆంజనేయులు, రామసుబ్బారెడ్డి, సుబ్బరాయుడు, శేఖర్‌నాయుడు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందాం

పులివెందుల రూరల్ : రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేసుకుందామని పులివెందుల మండల వైఎస్సార్సీపీ ఇన్‌చార్జి చవ్వా దుష్యంత్‌రెడ్డి, యువనాయకుడు కౌశిక్‌రెడ్డిలు అన్నారు. గురువారం పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డిపల్లె గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డిలకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. 2014 తరహాలో మరోసారి కూటమి ప్రజలను మోసగించేందుకు చంద్రబాబునాయుడు సిద్ధమయ్యారన్నారు. ఆయన హయాంలో చేసిన అభివృద్ధి పనులు ఏమిటో చెప్పలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు బలరాంరెడ్డి, అజ్జుగుట్ట భాస్కర్‌రెడ్డి, రామమల్లేశ్వర్‌రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఈశ్వరయ్య, ఎర్రబల్లె జగన్, పాపయ్యయాదవ్, వేణుగోపాల్‌యాదవ్, రామలింగేశ్వర్ రెడ్డి, బాల్‌గంగిరెడ్డి, డిష్ వెంకట్‌రెడ్డి, రఫి, రజాక్, ఉమారెడ్డి, బాబు, మండల ఉపాధ్యక్షులు విశ్వనాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ విజయ్, ఉమేష్‌రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి

లింగాల : ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల వైఎస్సార్సీపీ ఇన్‌చార్జి వైఎస్ అభిషేక్‌రెడ్డి ఓటర్లను కోరారు. గురువారం మండలంలోని దొండ్లవాగు గ్రామంలో గ్రామనాయకుడు విద్యానందరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ అవ్వాతాతలను, యువకులను ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పివి సుబ్బారెడ్డి, మండల వైఎస్సార్సీపీ నాయకులు బాబురెడ్డి, మల్లికార్జునరెడ్డి, సారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, జిల్లా ఎస్సీసెల్ కన్వీనర్ శ్రీనివాసులు, జేసీఎస్ కన్వీనర్ నాగేంద్రనాథరెడ్డి, మండల యూత్ కన్వీనర్ మనోహర్‌రెడ్డి, చిన్నకుడాల సింగిల్‌విండో అధ్యక్షులు శ్రీనివాసులరెడ్డి, రామాంజులరెడ్డి, గ్రామ నాయకులు సర్పంచు భవాని, రామ్మోహన్‌రెడ్డి, చైతన్యరెడ్డి, డా.విజసోమేశ్వరరెడ్డి, ధర్మేంద్రారెడ్డి, శ్రీనివాసరెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల వైఎస్సార్సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారం

సింహాద్రిపురం : సింహాద్రిపురం మండలం కసునూరు గ్రామంలో గురువారం వైఎస్సార్సీపీ ఎన్నికల పరిశీలకులు గండ్లూరి వీరశివారెడ్డి, వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డిలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏమి చేశారో చెప్పి ఓట్లు అడిగే ధైర్యం ప్రతిపక్షాలకు లేదన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మీకు మేలు జరిగి ఉంటేనే మాకు ఓటు వేయండని చెప్పిన ఏకైక నాయకుడన్నారు. సంక్షేమపథకాలు, అభివృద్ధి కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, వైఎస్ అవినాష్‌రెడ్డిల ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేసి గెలిపించుకుందామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు శివప్రసాద్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, సర్పంచ్ రమణమ్మ, రామ్మోహన్‌రెడ్డి, కిషోర్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, శివకిషోర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, అంకాల్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, తిమ్మారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, రమణారెడ్డి, శివరాఘవరెడ్డి, వాసుదేవరెడ్డి, సీతారామిరెడ్డి, నరసింహారెడ్డి, శంకర్‌రెడ్డి, సోమిరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, కొమ్మ సాగర్‌రెడ్డి, సివి నారాయణరెడ్డి, రామాంజల్‌రెడ్డి, అశ్వర్థన్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ జగనే సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారు

వేముల : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్సీపీ విజయం సాధించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ప్రముఖ వైద్యులు డా.ఈసీ దినేష్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వేములలో గురువారం వైఎస్సార్సీపీ మండల ఇన్‌చార్జి నాగెళ్ల సాంబశివారెడ్డి, జెడ్పీటీసీ వెంకటబయపురెడ్డి, జెడ్పీటీసీ బయపురెడ్డి, మండల పరిశీలకులు లింగాల రామలింగారెడ్డిలతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ప్రజల ఆదరణ బాగా ఉందని, మా ఓటు జగన్‌కే అంటూ వారి నుంచి మద్దతు లభిస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్సీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఎన్నికల ప్రచారంలో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ఎమ్మెల్యేగా, వైఎస్‌అవినాష్‌రెడ్డిలను ఎంపీగా ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు మండి మాపీరా, వర్క్స్‌బోర్డ్ డైరెక్టర్ గౌస్‌పీరా, మాజీ ఎంపీటీసీ రాధాకృష్ణయ్య, డీసీసీ మాజీ ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, వైఎస్సార్సీపీ నాయకులు వెంకటనారాయణ, చలపతి, రాఘవరెడ్డి, మదార్వావలి, రామసుబ్బారెడ్డి, వెంకటరామిరెడ్డి, చలమారెడ్డి, గంగిరెడ్డి, డీలర్ గంగిరెడ్డి, పుల్లారెడ్డి, నాగభూషణం, నాగేష్, గంగాధర యాదవ్, గంగులయ్య, గంగాధర, వెంకటశివారెడ్డి, మాజీ సర్పంచ్ రాజన్న, ఉపసర్పంచ్ జర్మియా, డిష్ గోపాల్, రమేష్‌రెడ్డి, శూరుడు, గంగయ్య, రాములయ్య, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం

వేంపల్లె : జగనన్న మాట ఇచ్చారంటే ఎంత కష్టం వచ్చినా నెరవేర్చి తీరుతారని అలాంటి నాయకుడిని మరోసారి సీఎం చేసుకుందామని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సతీమణి వైఎస్ సమతారెడ్డి, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ సతీష్‌కుమార్‌రెడ్డి సతీమణి సుమతిరెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు వైఎస్ యువరాజ్‌రెడ్డిలు అన్నారు. గురువారం స్థానిక చింతలమడుగుపల్లెలో, పుల్లయ్యతోట, రాజారెడ్డినగర్, పిల్లస్వామిగుట్ట, తదితర ప్రాంతాల్లో వేంపల్లెలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మెన్ సతీష్‌కుమార్ రెడ్డి, జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్‌రెడ్డి, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, సర్పంచ్ శ్రీనివాసులు, ఎంపీటీసీలు బ్రహ్మయ్య, రహమతుల్లాఖాన్, వార్డు మెంబర్లు బాలరాజు, మాజీ వార్డు మెంబర్ చలమారెడ్డి, తదితర వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


మహిళలకు అభివాదం చేస్తున్న వైఎస్ అభిషేక్‌రెడ్డి


కసునూరు: ఓటు అభ్యర్థిస్తున్న గండ్లూరి వీరశివారెడ్డి


వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న ఈసీ దినేష్‌రెడ్డి తదితరులు


సంక్షేమ కరపత్రాలను అందజేసి ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్ సమతారెడ్డి, సుమతిరెడ్డిలు


వికలాంగుని ఓట్లు అభ్యర్థిస్తున్న జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి